
# రంగమ్మ బేరం

కె. లక్ష్మీకాంతమ్మ




'సస్తాబజార్'లో చౌకగా వస్తువులు అమ్ముతున్నారని తెలిసి అక్కడకు వచ్చింది రంగమ్మ.

వస్తువులన్నీ చూశాక ఒక చోట ఆగి 'ఈ మిక్సీ బాగుంది' అని మనసులో అనుకుంటూ 'ఇది ఎంత?' అని అడిగింది. షాపువాడు 'వెయ్యి రూపాయలు' అని చెప్పాడు.

రంగమ్మకు బేరం చేయడం అంటే చాలా ఇష్టం. ఆ విషయంలో తనని మించిన వారు లేరని ఆమె నమ్మకం.

'తగ్గింపు లేదా?!' అంది ఓ పాతిక తగ్గించి ఇస్తాను తీసుకోండి 'అన్నాడు షాపువాడు' అంతేనా? అంది.

"ఇది ఇంపోర్టెడ్ వస్తువు. చాలా కాలం ఉంటుంది. చక్కగా పనిచేస్తుంది. అంతకంటే తక్కువ అడగకండి. అన్నాడతడు. ఆ నాకంతా తెలుసుకానీ... మరోమాట చెప్పు యాభైకంటే తక్కువ చెయ్యలేను" అన్నాడతను. సగం ధరకి అడగాలనుకుంది రంగమ్మ. కానీ వీళ్లు కావాలని వస్తువు ధర రెట్టింపు చెబుతారు కాబట్టి అంతకన్నా చాలా తక్కువకి అడగాలనుకుంది. "ఇదిగో.... రెండొందల కిస్తావా?'' అని అడిగింది. షాపువాడు రంగమ్మను అదోలా చూసి "వెయ్యి చెప్పిన వస్తువును రెండొందలకా అడిగేది? ఎలా వస్తుంది?'' అన్నాడు.

"అలాగే వస్తుందిలే! ఇస్తే ఇవ్వు. లేదంటే వెళ్లిపోతాను'' అంటూ వెనుదిరిగింది. షాపు బయటకు వస్తోంటే షాపువాడు కేకవేసి పిలిచాడు రంగమ్మని, "ఏమండీ'' అని.

రంగమ్మకు తెలుసు... ఎలాగైనా వారు తనని వెనక్కి పిలుస్తారని. తన తెలివికి తానే ఎంతగానో సంతోషపడుతూ వెనుదిరిగి వచ్చింది.

"సరే, రెండొందలు ఇవ్వండి'' అన్నాడతను.

రంగమ్మకి అనుమానం కలిగింది. అడగ్గానే వప్పుకున్నాడు అంటే ఇందులో ఏదో ఉంది! వీడికి వంద రూపాయలకే ఈ వస్తువు దొరికి ఉంటుంది'' అనుకుంటూ ఆ మిక్సీని ఒక్కసారి చూపించమంది. షాపతను మిక్సీ తీసి బల్లపై పెట్టాడు.

ఆమె దానిని అటూ ఇటూ పరీక్షగా చూసింది కాసేపు. ఆ తరువాత మొహం అదోలా పెట్టి 'వద్దులే' అంది.

"అదేంటమ్మా?'' అన్నాడు అతను.

"దీన్ని చూస్తుంటే అంత బాగా పనిచేస్తుందని నమ్మకం కలగడం లేదు'' అంది పెదవి విరుస్తూ.

"అంటే?'' అన్నాడతను.

"అంటే ఏముంది! ఇంతసేపూ చూశాను గనక నిన్ను బాధపెట్టడం బావుండదు. అందుకని నూటా యాభై రూపాయలిస్తాను సరేనా!'' అంది.

షాపువాడు క్షణం ఆలోచనలో పడి "సరే ఇవ్వండి'' అన్నాడు. ఆమెకి మళ్ళీ అనుమానం

# గుండె జబ్బులకి కొత్త రకం చికిత్స

అభివృద్ధి చెందిన దేశాలలో గుండె జబ్బుల వల్ల మరణించే వారి సంఖ్య అధికంగా ఉంటోందని చెప్పబడుతూ ఉంటుంది.

ప్రతి 100 మందిలోనూ 40 మంది గుండె పోటు వచ్చి చనిపోతూ ఉంటారుట. అ.సం.రా.లో సుమారుగా ఒక కోటి డెబ్బయి లక్షల మంది గుండె జబ్బు కలిగి ఉంటారనీ, ప్రతి ఏడూ గుండె పోటు వచ్చే వారి సంఖ్య 70 లక్షల దాకా ఉంటుందనీ అంచనాలు వెయ్యబడ్డాయి.

అందుచేత గుండె పోటు రావటం వల్ల గుండె యొక్క కండరాలు చనిపోయి మళ్లీ పునరుజ్జీవనం కాకుండా ఉంటాయి కాబట్టి - అలాగ నిర్జీవం అయిపోయే కండరాలని బతికించ గలిగితే ముందుకి ఒక పెద్ద అడుగు వేసినట్లు అవుతుంది!

అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని లౌడర్‌డేల్ అనే చోట ఉండే బయోహార్ట్ ఇన్‌కార్పొరేటెడ్ సంస్థవారు ఈ విషయమయి ప్రగతి సాధించినట్లు వార్తలు తెలుపుతున్నాయి.

కండరాలలో కణాలు ఉంటాయి. ఎన్నో కణాలు కలిసి ఒక నిర్మాణంగా గుర్తించబడ గలిగితే అటువంటి దానిని ఇంగ్లీషులో "టిష్యూ" అంటున్నారు. తెలుగులో "ఊతకం" అని తర్జుమా చెయ్యవచ్చు!

చనిపోయిన కండరాలలోని ఊతకాలని పునరుజ్జీవింప చెయ్యటానికి బయోహార్ట్ సంస్థవారు

ఈ కింది పద్ధతిని అనుసరించారు :-

గుండెపోటు వచ్చిన వ్యక్తి తొడ నుంచి సుమారు ఒక రూపాయి బిళ్ల పరిమాణం ఉండే కండని పలుచటి బిళ్ల రూపంలో కోసి తీస్తారు. ఇందులో పూర్తిగా ఎదగని కణాలు ఉంటాయి. వీటిని వేరు చేసి వాటిని కొన్ని ప్రక్రియలకి గురిచేసి, వాటి సంఖ్య బాగా పెరిగేట్లు చేస్తారు. ఈ ప్రక్రియలు చాలా క్లిష్టమయినవి. మొత్తం 18 అంచలుగా కావలిసిన మార్పులని సాధిస్తారు. ఇదంతా ముగియటానికి 21 రోజులు పడుతుంది!

ఇప్పుడు వివిధ ప్రక్రియల ద్వారా తయారయిన కణాలని రోగి దేహంలోకి ప్రవేశపెట్టాలి. ఈ కణాల ఇంగ్లీషు పేరు "మయోబ్లాస్ట్" లు.


మయోబ్లాస్ట్‌లని అతి సూక్ష్మమయిన గుళికలుగా "ఒత్తి", ఆ గుళికలని ఒక ప్రత్యేకమయిన గొట్టం ద్వారా (గొట్టాన్ని "కాథెటర్" అంటారు) రోగి గుండెలోకే నేరుగా ఎక్కిస్తారు! ఎక్కడయితే కండరాలు చనిపోయి ఉంటాయో అక్కడికే వీటిని ప్రవేశ పెడతారన్నమాట!

ఒక గుళికలో దాదాపు 5 కోట్ల కణాలు ఉంటాయని తెలుస్తోంది. మయోబ్లాస్ట్‌లు గుండెలోని కండరాలలోకి ప్రవేశించి అక్కడ సజీవంగా ఉండే ఊతకం ఏర్పడేట్లు చేస్తాయి! ఈ చికిత్స ఇంకా ప్రారంభ దశలోనే ఉంది.

బయోహార్ట్ సంస్థవారు దీనిని ఒక 78 సంవత్సరాల వనిత మీద ప్రయోగం చేశారుట. ఆమె సజీవంగానే ఉందిట, కోలుకుంటోందిట కూడా. చికిత్స పద్ధతిని కొంచెం మార్చి కొందరు వైద్యులు 9 మంది మీద ప్రయోగించారుట. వీరిలో ఒకరు మాత్రం మరణించారని తెలుస్తోంది.

పరిశోధనలు జరుగుతున్నాయి. మరింత ప్రగతి సాధింపబడుతుందని ఎదురు చూడపడుతోంది..

-రాగం




**గుండెలోపలికి గొట్టం ఎలాగ వెడుతుందో తెలుసుకోటానికి రెండు భాగాలలో వెడల్పయిన ద్వారాలు ఉన్నట్లు చూపించబడింది. గొట్టం మొన, గుళికలు తాలూకు చిత్రాన్ని పెద్దది చేసి చూపటం కూడా జరిగింది.**

వేసింది. "అరెరె! ఇంకాస్త తక్కువకి అడగాల్సిందే" అనుకుంది. అంతలో మెరుపులాంటి ఆలోచన వచ్చింది.

తన చేతిలోని బ్యాగ్ తెరచి డబ్బు బయటకు తీస్తూ "ఇదిగో అబ్బాయ్! నా దగ్గర నూట పాతికే ఉన్నాయ్. మరో వస్తువు కొనాలని మరచిపోయాను. బయట ఆ వస్తువు కొనాలి. డబ్బు సరిపోయేలా లేదు" అంటూ నూట పాతిక తీసి ఇచ్చింది.

షాపువాడు ఆ డబ్బు తీసుకుని లోనికి చూస్తూ "అరే కుందన్! అమ్మగారికి ఈ మోడల్ మిక్సీ ఒకటి ప్యాక్ చేసివ్వు" అని అరిచాడు.

అంతసేపూ అక్కడే ఉండి చూస్తున్న ఆ అసిస్టెంట్ "అలాగే సాబ్" అంటూ క్షణాల్లో మిక్సీ ప్యాక్ చేసి తెచ్చి ఇచ్చాడు రంగమ్మకి.

రంగమ్మ ఆనందానికి అవధుల్లేవు. ఇంటికి వెళ్లి ఇరుగుపొరుగు వాళ్లందర్నీ పిలిచి, తను చేసిన ఘనకార్యం వివరించి, మిక్సీ ఆన్ చేసింది.

ఒక్కసారిగా గర్ర్.... అని అరిచి, కీచుమంటూ శబ్దంచేసి, ఢాంమ్మని పేలిపోయింది మిక్సీ. అందరూ ముక్కున వేలేసుకున్నారు. నవ్వుకుంటూ వెళ్లిపోయారు.

అవమానానికి కుమిలిపోతూ, లబోదిబోమంటూ ఆ షాపుకు పరుగుతీసింది, పగిలిన మిక్సీ ముక్కలతో.

"అంతా మోసం! డబ్బు తీసుకుని ఇలాంటి వస్తువు ఇస్తావా?" అంటూ పెడబొబ్బలు పెట్టసాగింది. జనం పోగయ్యారు.

జరిగిన సంగతి వివరించింది రంగమ్మ.

"ఏమిటమ్మా, గొంతు చించుకుంటున్నావు? ఎంతో ఖరీదు చేసే మిక్సీ నూటపాతిక రూపాయలకొస్తుందా ఎక్కడైనా? నీకు మిక్సీ కావాలి. నేను మిక్సీ ఇచ్చాను. అంతే!" అన్నాడు షాపువాడు.

"ఇది నువ్వు చూపించిన మిక్సీ కాదు. డూప్లికేట్ సరుకు. ఉత్త బొమ్మ" అరిచింది రంగమ్మ.

"అవును. డూప్లికేటే! కాదని నేను చెప్పానా? నూటా పాతికకి డూప్లికేటే వస్తుంది మరి!" అన్నాడతను.

అక్కడున్న జనం రంగమ్మనే చీవాట్లేశారు.

అత్యాశతో డబ్బు నష్టపోయిన రంగమ్మకి బుద్ధి వచ్చింది. ఇంకెప్పుడూ అడ్డదిడ్డమైన బేరాలు తలపెట్టలేదు. ❋